بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِیْمِ نَحْمَدُهٗ وَنُصَلِّی عَلٰی رَسُوْلِهِ الْکَرِیْمِ وَعَلٰی عَبْدِهِ الْمَسِیْحِ الْمَوْعُوْدِ

# Summary of Friday Sermon Huzur-e-Anwar 15.04.2016 (Telugu)

**ప్రపంచములోని ప్రతి దేశములో మస్జిదులను జానావాసములుగా మార్చుటకు ప్రయత్నించవలెను. ప్రత్యేకముగా పదవిదారులు, జమాఅత్ ఉద్యోగులు ఇటు వైపు శ్రద్ధ సారించినచో నమాజులలో హాజరీ చాలా మెరుగయ్యే అవకాశమున్నది.**

*హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 15.04.2016 తేదీన మస్జిద్ బైతుల్ ఫుతూహ్ - లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, తస్మియ, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ప్రసంగించిరి.

నమాజులను సలుపు విషయము గురించి పవిత్ర ఖుర్‌ఆన్‌లో శ్రద్ధ వహించనైనది. ఒక చోట నమాజుల రక్షణ ఆదేశము గలదు. మరో చోట ఇందులో క్రమం తప్పకూడదను ఆదేశము గలదు. నిర్ణీత సమయములో చదవాలను ఆదేశము మరో చోట గలదు. నమాజ్ సలుపుటకు ఫలానా ఫలానా సమయములు గలవని ఇందుకు సమయములు కూడ తెలుపబడినవి. వీటిని ఒక విశ్వాసి అమలు చేయవలెను, పాటించవలెను. అనగా నమాజులను సలుపుటకు, దాని ప్రాముఖ్యత గురించి దేవుడు ఒక విశ్వాసిని ఆదేశించెను. అన్నిటి కంటే మించి మానవ ఉద్దేశమే ప్రార్థన అని తెలిపెను. అల్లాహ్ తఆలా ఇట్లనెను. وَمَا خَلَقْتُ الْجِنَّ وَالْاِنْسَ اِلَّا لِيَعْبُدُوْنِ (అజ్జారియాత్:57) జిన్నాతులు, మానవుల పుట్టుక ఉద్దేశము ప్రార్థనే. కాని మానవుడు ఈ ఉద్దేశమును గుర్తించలేదు. దీని నుండి దూరమయ్యెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లు ఉపదేశించిరి.

అల్లాహ్ తఆలాను మీరు ప్రార్థించుటయే మీ జన్మ ఉద్దేశమని అల్లాహ్ తఆలా తెలిపెను. కాని ఎవరైతే ఈ లక్ష్యమును వీడి తినడం, త్రాగడం, నిద్రించుటను మాత్రమే జీవితమని భావింతురో వారు దయానుగ్రహముతో దూరమగుదురు. దేవుని బాధ్యత వారి గురించి యుండదు. హుజూరె అన్వర్ ఇట్లనిరి. విశ్వాసమును ప్రకటించు ఒక వ్యక్తి తమ పూర్తి ప్రయత్నములతో ఈ ఉద్దేశమునే పూర్తి చేయుటకు కృషి చేయవలెను. తద్వారా వారు దైవానుగ్రహమునకు వారసులగుదురు. దైవానుగ్రహమును పొందెదురు. ఆరాధన ఉద్దేశము ఎలా పూర్తగును ? ఇందుకు మనకు ఇస్లాం ఐదు పూటల నమాజులను ఆదేశించెను. నమాజ్ ఆరాధనకు మూలమని హదీసులో గలదు. కనుక ఈ మూలమును పొంది మాత్రమే మనము ఆరాధన ఉద్దేశమును పూర్తి చేయగలము. హుజూరె అన్వర్ ఇట్లనిరి. స్థానిక ప్రజలు ఇటువైపు శ్రద్ధ వహించవలెను. తమ నమాజ్ కేంద్రములకు క్రమం తప్పకుండా ప్రత్యేకంగా ఫజ్‌ర్ నమాజ్ చదువుటకు పోవలెను. ఇక్కడి వారు మాత్రమే కాకుండా ప్రపంచములోని ప్రతి దేశములో మస్జిదులను జానావాసములుగా మార్చుటకు ప్రయత్నించవలెను. ప్రత్యేకముగా పదవిదారులు, జమాఅత్ ఉద్యోగులు ఇటు వైపు శ్రద్ధ వహించినచో నమాజులలో హాజరీ చాలా మెరుగయ్యే అవకాశమున్నది. నమాజులను క్రమం తప్పకుండా, సన్నద్ధమై చదువుట గురించి హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

నమాజులను క్రమం తప్పకుండా, సన్నద్ధమై చదువుము. కొందరు ఒక్క నమాజ్ మాత్రమే చదువుతారు. నమాజులు క్షమించబడవని వారు గుర్తుంచుకోవలెను. తుదకు సందేశహరులకు కూడ క్షమించబడలేదు. ఒక హదీసులో ఇట్లు గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు ఒక క్రొత్త జమాఅత్ వచ్చి, మాకు పనులు అధికముగా యున్నందున నమాజ్ క్షమించాలని కోరెను. హుజూర్ (సల్లం) ఇట్లు బదులిచ్చిరి. ఆచరణ లేని ధర్మము శూన్యమే. కనుక ఈ విషయమును గట్టిగా గుర్తుంచుకొని దైవాదేశముల ప్రకారము నడుచుకొనుము.

దైవానుగ్రహమే అసలు విషయము. ఆరోగ్యమున్నచో సర్వము గలదను లేదా ఫలానా ఫలానా పని చేసినచో ఆరోగ్యము లభించును. లేదా వ్యాధికి గురైనప్పుడు మందులు తీసుకొన్నచో స్వస్థత లభించుననే ఆలోచన పొరపాటే. ఇవన్నియు దైవాదేశము ప్రకారము నడుచుకొనును. దైవానుగ్రహము లేనిచో సమస్తము వ్యర్థమగును. ఎవరి ఆదేశముతో ఇవన్నియు నడుచునో ఆ ఉనికి ముందు సాష్టాంగము కావలసిన అవసరమున్నది. అతన్ని

ఆరాధించవలసిన అవసరమున్నది. అతనితో సంబంధము ఏర్పరచుకోవలసిన అవసరమున్నది. పుట్టుక ఉద్దేశమును పూర్తి చేయుటకు నమాజులు తప్పనిసరి అయినట్లే ఇవి మనలను ఆపదలు, ఇబ్బందుల నుండి కూడ రక్షించును. అనేక పనులు బాహ్యములో అసాధ్యముగా కనిపించును, కాని అల్లాహ్ తఆలాతో సంబంధము ఏర్పడినచో అవి సాధ్యమగును. జరుగుచున్నదంతయు అల్లాహ్ తఆలా ఆజ్ఞతోనే జరుగుచున్నది. దైవానుగ్రహములను పొందుటకు అధికాధికముగా ప్రయత్నించవలెను. హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి. అల్లాహ్ తఆలాను వీడి చికిత్స, ఎత్తుగడలను నమ్ముట అవివేకమగును. ఒక క్రొత్త జీవితము పొందినట్లు తెలిసే విధముగా తమ జీవితములో మార్పులు చేసుకొనుము. అధికముగా క్షమాపణలు కోరుము. ప్రాపంచిక అధిక కార్యముల వలన తక్కువ సమయము లభించుచున్న వారు అందరి కంటే ఎక్కువ భయపడవలెను.

నమాజులు మాత్రమే కాదు ఇంతకు మించి హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం మనతో ఆశించిరి. దీని గురించి నవాఫిల్, తహజ్జుద్‌ను సూచించు వారిట్లనిరి. ఈ ప్రపంచములోని శ్వాసము మొత్తం ప్రాపంచిక కార్యములలోనే గడిచిపోయినచో పరలోకము కొరకు మిగిలిన నిలువ ఏమిటి ? సమయము మొత్తం, ప్రతి శ్వాస, ప్రతి క్షణము మానవుడు ప్రాపంచికమును సంపాదించుటలో వినియోగించినచో పరలోకము కొరకు ఏమి సమకూర్చుకున్నాడు. తహజ్జుద్‌లో ప్రత్యేకముగా నిలబడుము. ఆసక్తి, ఇష్టముతో చదువుము. ఉద్యోగ ఇబ్బంది వలన పగలు నమాజులలో ఆటంకము ఏర్పడును. ఆహారము నొసంగువాడు అల్లాహ్ తఆలాయే. నమాజును నిర్ణీత సమయములో సలుపవలెను. జుహర్–అసర్‌ను అప్పుడప్పుడు కలుపవచ్చును. బలహీనులు యుందురని అల్లాహ్ తఆలాకు తెలుసు. అందుకే ఈ సడలింపునిచ్చెను. కానీ సడలింపు మూడు నమాజులను కలిపేందుకు పనికిరాదు. ఉద్యోగములో, ఇంకా ఇతర అనేక పనులలో ప్రజలు శిక్షను అనుభవింతురు. అధికారుల నుండి శిక్షను పొందుతారు. అల్లాహ్ తఆలా కొరకు ఇబ్బంది పడినచో ఎంత బాగుండును. హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఇట్లనిరి. నమాజ్ ఏమిటి ? ఇదొక ప్రత్యేక దుఆ. కాని ప్రజలు దీనిని రాజుల పన్నుగా భావింతురు. అనగా విధిలేక చేయుచున్నారు, చెల్లించుచున్నారు. ఒక రకంగా పన్ను విధించిరి. అల్లాహ్ తఆలాకు ఈ విషయముల అవసరమేమిటని ఈ అవివేకులు భావించరు. స్వయం పోషకుడైన అతనికి మానవుడు స్మరించుట, ఆరాధించవలసిన అవసరము ఏముంది. ఇందులో మానవుని స్వంత లాభము గలదు. ఎందుకనగా ఈ పద్ధతిలో మానవుడు తన లక్ష్యమును చేరును. కనుక ఆరాధనలలో ఎలాంటి భారము, పన్ను లేదు. ఇందులో కూడ ఒక ఆనందము, సంతోషము గలదని గుర్తుంచుకొనుము. ఈ ఆనందము, సంతోషము ప్రాపంచిక సమస్త ఆనందములు, సంతోషముల కంటే గొప్పది, ఉత్తమమైమనది. ఒక రోగి మహా గొప్ప రుచికరమైన ఆహార రుచిని పొందలేడో అలాగే దురదృష్టుడే దైవారాధనతో ఆనందుమ పొందలేడు.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఒక రోగి తన వ్యాధి వలన, రోగము వలన, నోరు చేదు అయినందున ఒక మంచి ఆహారమును ఇష్టపడడు. దాని రుచిని గ్రహించలేడు. ఆహారము మంచిగా లేదని దీని భావన కాదు. ఇదే విధముగా ఒక మానవుడు నమాజ్, ఆరాధనతో ఆనందము పొందక పోయినచో నమాజ్‌లో అల్లాహ్ తఆలా ఆనందము పెట్టలేదని దీని భావము కాదు. పెట్టెను. కాని మానవుడు తన స్వభావము, వ్యాధి, అనాసక్తి వలన ఆనందమును పొందలేడు.

ఆనందము, సంతోష అంశమును తెలుపుచు ఒక చోట హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఇట్లనిరి. అల్లాహ్ తఆలా నమాజ్‌లో పెట్టిన ఆనందము, సంతోషము ప్రజలకు తెలియనందున నమాజ్‌లో అలసత్వము, నిర్లక్ష్యము వహించుచున్నట్లు నేను చూచుచున్నాను. ఫలముల, వస్తువుల వివిధ రుచులు యున్నట్లే ఒక సారి నమాజ్, ఆరాధన రుచి కూడ చూపమని ఎంతో దుఃఖముతో, ఒక ఉద్రేకముతో అల్లాహ్ తఆలాతో దుఆ చేయవలెను. ఒక వ్యక్తి ఒక అందమును ఒక ఆనందముతో చూచినచో అది బాగా గుర్తుండిపోవును. ఇదే విధముగా ఒక అందరహితమును చూచినను దాని రూపము మొత్తం కనుల ముందు కదులును. కాని ఎలాంటి సంబంధము లేనిచో గుర్తుండదు. వాస్తవానికి ప్రజలు నమాజ్‌ను ఒక పన్నుగా భావింతురు. అనవసరముగా ప్రొద్దున నిద్రలేచి చలిలో వజూ చేయడం, మంచి సుఖమును వీడి అనేక రకాల సౌకర్యములను పోగొట్టుకోవలసివచ్చును. యదార్థమేమనగా అనాసక్తిగల వారు దీనిని అర్థము చేసుకోలేరు. నమాజ్‌లో గల ఆనందము, సంతోషము వారికి తెలియదు. ఒక మద్యపాన అలవాటు గల వ్యక్తికి మద్యపానములో ఆనందము రానప్పుడు తనకు మత్తు ఎక్కనంత

వరకు పెగ్గు మీద పెగ్గు త్రాగుచూపోవును. వివేకవంతుడు, మంచి వ్యక్తి దీనితో గుణపాఠము పొందవచ్చును. కొందరు నమాజులు చదివినను పాపములకు పాల్పడుదురు. దీని సమాధానమేమనగా వారు స్ఫూర్తి, సదుద్దేశముతో నమాజ్ చదవరు. కేవలము ఆచారాము, అలవాటుతో ఆసనాలు చేయుదురు. వారి ఆత్మ నిర్జీవమైనది. తనలో సత్య స్ఫూర్తి గల నమాజ్ పాపముల నుండి దూరము చేయును. సత్ఫలితముల ప్రభావము గల నమాజ్ నిశ్చయముగా పాపముల నుండి రక్షించును. కూర్చొని లేవడం మాత్రమే నమాజ్ కాదు. నమాజ్ మూలము ఆనందము, సంతోషము గల దుఆ.

నమాజ్ వివిధ స్థితిగతుల వివేకము, మనపై వాటి ప్రభావము పడవలసిన విషయమును వివరించుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఇట్లనిరి. మానవుడు నిలబడి ప్రశంసించు, స్మరించుటను ఖియామ్ అందురు. ప్రశంసించు, స్మరించుటకు సరియైన పేరు ఖియామ్ అనే బుజువగును. రాజుల ముందు నిలబడి పద్యములు చదివి వినిపించుటకు తుదకు నిలబడే వినిపింతురు. ఇటు బాహ్యముగా నిలబెట్టి అటు నాలుకతో ప్రశంసించు, స్మరించుట నిర్ణయించెను. ఆధ్యాత్మికముగా కూడ దైవాస్థానములో నిలబడమని చెప్పుటయే దీని అర్థము. ఒక మాటపై నిలిచి ప్రశంసించవచ్చును. సత్యవంతుడై ఎవరినైనా ప్రశంసించినచో అతడొక అభిప్రాయముపై నిలబడును. అన్ని రకాల ప్రశంసలు దేవుని కొరకే అని నమ్మకము తప్పక కలిగినప్పుడే వాస్తవరూపంలో అల్‌హందులిల్లాహ్ అనబడును. పూర్తి విశాల మనస్సుతో అన్ని రకాల ప్రశంసలు దేవుని కొరకే అని నమ్మకము కలిగినప్పుడే ఆధ్యాత్మిక ఖియామ్ అగును. ఇలాగే రుకూలో سبحان ربی العظیم అనును. ఒకరి వైభవమును నమ్మినప్పుడే అతని ఆస్థానములో మోకరిల్లును. వైభవము మోకరిల్లుటను ఆశించును. నాలుకతో سبحان ربی العظیم అని మోకరిల్లుటను చూపెను.

మూడవ మాట سبحان ربی الاعلیٰ గొప్ప ఆధిక్యత ప్రశంసించుటయే. వాస్తవంగా ఇది సాష్టాంగమును కోరును. అందుకే దీనితో పాటు సాష్టాంగమును పెట్టెను. అనగా అంగీకారముతో పాటు వెంటనే వైభవమును పాటించెను. అల్లాహ్ తఆలా పవిత్రత, అందరిపై ఆధిక్యతను హృదయపూర్వకముగా అంగీకరించినప్పుడు సత్వరమే సాష్టాంగములో పడిపోయెను. మూడవ విషయము మరొకటి గలదు. అది లేనిదే నమాజ్ కాదు. అదేమిటి ? అదియే హృదయము. ఇందుకు హృదయము నిలబడుట అనివార్యము. అది వాస్తవముగా ప్రశంసించుచున్నదని, నిలబడినదని, శరీరము మాత్రమే కాక ఆత్మ కూడ నిలబడినదని అల్లాహ్ తఆలా చూడవలెను. سبحان ربی العظیم అన్నప్పుడు వైభవమును అంగీకరించడమే కాక ఆత్మ కూడ మోకరిల్లినట్లు అతడు చూడవలెను. మూడవ చూపులో సాష్టాంగములో పడి అతని గొప్పతనమును దృష్టియందుంచుకొని ఆత్మ కూడ అతని ఆస్థానములో పడినదా లేదా చూడుము. ఈ స్థితి ఏర్పడనంత వరకు తృప్తి పడకూడదు. ఎందుకనగా یقیمون الصلوۃ భావము ఇదే. ఈ స్థితి ఎందుకు ఏర్పడునో అను ప్రశ్న ఎదురైనచో దీనికి సమాధానమేమనగా నమాజ్‌ను క్రమం తప్పకుండా చదువుము. దౌష్టికములు, అనుమానములతో భయపడకుము. ఆరంభ దశలో అనుమానములు, సందేహములతో ఒక యుద్ధము అనివార్యమగును. దీనికి చికిత్స ఏమనగా అలసిపోని స్థిరత్వము, సహనముతో ప్రయత్నించవలెను. దేవునితో దుఆలు చేయవలెను. తుదకు నేను ఇప్పుడే ప్రస్తావించిన స్థితి ఏర్పడును.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. స్థిర స్వభావము తప్పనిసరి. ఇది మానవునిలో ఏర్పడినచో అల్లాహ్ తఆలా తన దాసుని వైపు పరుగెత్తుకొంటూ వచ్చును. అప్పుడే దైవానుగ్రహములు అవతరించును. కానీ వాస్తవమును చాలా మంది గ్రహించరు. తొందరపాటుతో దైవాస్థానమును వీడుదురు. లేదా దాని ప్రాముఖ్యతను అర్థము చేసుకోరు. ప్రాపంచికుల వైపు పరుగెత్తుదురు. హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. నిజమైన నమాజ్ దుఆతో లభించును. దైవేతరులతో అడుగుట అభిమానమునకు పూర్తిగా విరుద్ధమగును. ఎందుకనగా దుఆకు తగిన స్థాయి దేవునికే గలదు. దేవున్ని వీడి మరొకరిని నమ్ముట, ఆధారపడుట పొరపాటే. పూర్తిగా విధేయుడై అల్లాహ్ తఆలాతో మానవుడు అడగనిదే, అతన్నే యాచించనిదే స్వచ్ఛమైన రీతిలో అతడు ముస్లిం లేదా విశ్వాసి అనబడలేడు. అతని బాహ్యాంతర శక్తులన్ని అల్లాహ్ తఆలా ఆస్థానములో పడుటయే ఇస్లాం వాస్తవికత. దైవేతరులతో అడిగే వ్యక్తి ఎంతో దురదృష్టవంతుడు, కోల్పోయిన వ్యక్తి అని గుర్తుంచుకోవలెను. అల్లాహ్ తఆలాను వీడి మరొకరిని అడుగుటను విషయము ఎంతో భయంకరమైన, హృదయమును కుదిపి వేసే విషయము. మొదటగా నమాజ్ ఒక గట్టి అలవాటుగా మారుటకు నమాజ్‌ను క్రమబద్ధముగా, పూర్తి సన్నద్ధతతో చదువవలసిన అవసరమున్నది. తరువాత క్రమేణ పూర్తిగా మానవునికి ఒక కాంతి, ఆనందమునకు మానవుడు వారసుడగును. దైవేతరుల వైపు

దృష్టి సారించే దుష్ఫలితములను తెలుపుటకు నాకు సరియైన పదములు లభించలేదని నేను మరల విచారముతో చెప్పుచున్నాను. ప్రజల వద్దకు వెళ్లి ముఖస్తుతి మాటలు మాట్లాడుదురు. ఈ విషయము దేవుని ప్రకోపమును ఉద్రేకించును. నేను మోటు పదములలో దీనిని ప్రస్తావింతును. వాస్తవానికి ఇదిలా లేదు. కాని విషయము మంచిగా అర్థమగును. తన భార్యను ఇతరులతో సంబంధము ఏర్పరచుకొనుటను ఒక అభిమానము గల వ్యక్తి భరించనట్లే, అటువంటి స్థితిలో ఆ దుష్ట స్త్రీని హతమార్చుట సమంజసముగా భావించునో అటులనే యుండును. కనుక ప్రార్థన, దుఆ అతనికే ప్రత్యేకం. మరొకరిని ప్రార్థించడం లేదా ఆరాధించడం అతనికి ఇష్టము లేదు. దైవేతరుల వైపు మోకరిల్లుట దేవునితో దూరమగుటయే నని గుర్తుంచుకొనుము. అల్లాహ్ తఆలా ఆస్థానములో రోధించడంతో ఏమియును లభించదని కొందరి అభిప్రాయము. ఇది పూర్తిగా పొరపాటు, అసత్యము. ఇటువంటి వ్యక్తులు అల్లాహ్ తఆలా, అతని శక్తి, అధికార లక్షణములను విశ్వసించరు. వారిలో నిజమైన విశ్వాసమున్నచో ఇలా మాట్లాడేందుకు సాహసించరు. అల్లాహ్ తఆలా ఆస్థానములో ఎప్పుడైనా ఎవరైనా వచ్చి, నిజమైన పశ్చత్తాపముతో సంప్రదించినచో అల్లాహ్ తఆలా సదా అతన్ని కరుణించెను.

మీరతని ఆస్థాములో పవిత్ర హృదయముతో రాగలరని అల్లాహ్ తఆలా సదా ఇష్టపడును. అతనికి తగిన విధముగా తమను తాము మార్చుకొనుటయే గొప్ప విషయము. నేను నిజముగా మీకు చెప్పుచున్నాను. దేవునిలో ఆశ్చర్య, విచిత్ర శక్తులు గలవు. అతనిలో అనంత శుభములు, అనుగ్రహములు గలవు. కాని వాటిని చూచుటకు, పొందుటకు ప్రేమ పూర్వక నేత్రమును పుట్టించుకొనుము. నిజమైన ప్రేమ యున్నచో దేవుడు చాలా దుఆలు వినును, సహకరించును. దేవుడు మన మాటను వినే విధముగా మన స్థితిని మార్చుకోవలెను. అల్లాహ్ తఆలా వినడని చెప్పేవారిలో అధికులు ఐదు పూటల నమాజ్ కూడ పూర్తిగా చదవరు. ప్రాపంచిక కష్టము ఎదురైనప్పుడే నమాజ్ ఆలోచన వచ్చును. నేను తప్పక వింటానని అల్లాహ్ తఆలా అనును. కాని మీరు నా ఆదేశములను పాటించుము. తాను దైవాదేశములను నమ్ముచున్నాడా అని ప్రతి ఒక్కరు సమీక్షించుకోవలెను. అల్లాహ్ తఆలాపై ఫిర్యాదు యున్నచో మొదట పవిత్ర ఖుర్ఆన్ ఏడు వందల ఆదేశములను పాటించుచున్నాడా అని పరిశీలించుకోవలెను. తన దాసుల అనేక విషయములను విస్మరించుట దేవుని ఉపకారమే. వారి కొన్ని దుఆలను వినును కూడ. నమాజులను క్రమం తప్పకుండా చదివేవారు అనేకులున్నారు. వారి కొన్ని దుఆలు వినినచో ఇది అల్లాహ్ తఆలా ఉపకారమే. దుఆలు చేయకున్నను అల్లాహ్ తఆలా తన ఇతర లక్షణములతో వారి అవసరాలను పూర్తి చేయుచున్నాడు. కనుక ఫిర్యాదు చేయుటకు ఆస్కారమే లేదు. అల్లాహ్ తఆలా ఆదేశముల ప్రకారము నడుచుకొనుటకు మనము ప్రయత్నించవలెను. అందుకు అనుగుణంగా తన ప్రార్థనలను, నమాజులను, ఇతర నవాఫిల్‌ను సలుపుటకు కృషి చేయవలెను. మానవుడు సంపూర్ణముగా దైవ ఏకత్వమునకు కట్టుబడనంత వరకు అతనిలో ఇస్లాం ప్రేమ, గొప్పతనము స్థిరపడదని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెలిపిరి.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. మన ఆత్మ, మన భావములు నమాజ్ హక్కును చెల్లించే విధముగా మనము మన నమాజులను రక్షించేవారమగుదుము గాక! (ఆమీన్)

BOOK POST (PRINTED MATTER)

To,

........................................................................

........................................................................

........................................................................